

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 8 ఆగష్టు 2024 | 12 పేజీలు





## సిరిసిల్ల నేతన్నలకు
# తీపి కబురు అందించనున్న సీఎం

- జాతీయ చేనేత దినోత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సిరిసిల్లకు మంచి రోజులు రానున్నాయని వ్యాఖ్య
- సిరిసిల్ల నేత పరిశ్రమ కొత్త పుంతలు తొక్కాలని ఆకాంక్ష
- నేతన్నల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధితో ఉందని భరోసా..

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్లలోని నేతన్నలకు త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించనున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా సిరిసిల్లలోని షాదీ ఖానాలో చేనేత జవళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అతిత్వరలోనే సిరిసిల్లకు మంచి (మిగతా 2లో)

## గాడి తప్పిన పాలన..
# లోపించిన నిర్వహణ




- ప్రమాదకరంగా పీపీవీ రోడ్డు
- ప్రమాదం జరిగినా స్పందించని అధికారులు
- విరిగిపోయిన జిమ్ పరికరాలు
- మరమ్మతుకు నోచుకోని వైనం




సూర్య, ఎల్లారెడ్డిపేట

గత ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రత కోసం, స్థానికుల ఆటవిడుపు స్థలం కోసం ప్రశాంతమైన వాతావరణ ఉండేలా పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మండల కేంద్రంలో కూడా ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహణ చేయడంతో రోజు వందలాది మంది సాయంకాలం సేద తీరేందుకు తమ పిల్లపాపలతో వస్తూ ఉండేది. ఓ వైపు పచ్చదనం, స్వచ్ఛతనం పారిశుద్ధ్య అవగాహన  కార్యక్రమం నిర్వహిస్తున్న క్షేత్రస్థాయిలో మురుగు కాలువల నిర్వహణపై దృష్టి పెట్టకపోవడం అనేక విమర్శలకు దారితీస్తున్నది. 2లో

## నేతన్నలే  చేనేత ఉత్పత్తులకు
# బ్రాండ్ అంబాసిడర్లు

- ప్రజావాణి కార్యక్రమంలో చేనేత స్టాల్ ను ఏర్పాటుకు అవకాశం కల్పిస్తా
- 2021- 22 సంవత్సరానికి గాను 16.49 లక్షల పావల వడ్డీ చెక్కు పంపిణీ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



## హర్షిత చేతితో..
# అపురూప చిత్రాలు

సూర్య, కోరుట్ల టౌన్ 8లో

- ఆమె వేళ్లు కదిపితే కమనీయ చిత్రాలు..
- జీవకళ ఉట్టిపడే చిత్రాలు గీస్తున్న హర్షిత





## మార్కెట్ చైర్మన్ నియామకంలో
# విధేయతకే పట్టం

- మార్కెట్ చైర్మన్‌కు రిజర్వేషన్ వర్తింపు
- ప్రధాన పోటీలో నలుగురు

సూర్య, జమ్మికుంట




ఉత్తర తెలంగాణలోనే ముఖ్యమైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నియామకంలో కాంగ్రెస్ పెద్దలు విధేయతకు నిబద్ధతకు పార్టీకి చేసిన సేవలనే ప్రధాన అర్హతలుగా భావిస్తూ ఎంపిక చేయనున్నారు. పదేళ్ల అనంతరం అనేక పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటగాఎమ్మెల్యే స్థాయి నాయకులను సర్దుబాటు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల పలు కార్పొరేషన్లకు చైర్మన్ లను పాలకవర్గాలను నియమించింది. అనంతరం జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులతోపాటు ఖాళీగా ఉన్న మార్కెట్ చైర్మన్ లను నియమించడానికి కసరత్తు ప్రారంభించింది. ఇందుకు ప్రధాన అర్హతగా పదేళ్లపాటు పార్టీని నమ్ముకుని పనిచేసి కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన పోరాటాలు, కార్యక్రమాలు గీటురాయిగా మారనున్నాయి. 2లో



# సిరిసిల్లకు నేతన్నలకు తీపి కబురు అందించనున్న సీఎం

**(మొదటి పేజి తరువాయి)**

రోజులు రాబోతున్నాయని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు గంటలకు పైగా చర్చించామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత, మర మగ్గాల రంగాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి నోటితో శుభవార్త వినబోతున్నామని, మంత్రులతో కలిసి ఆయన సిరిసిల్లలో పర్యటించబోతున్నట్లు తెలిపారు. నాడు సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమ కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎన్నో నిర్ణయాలు తీసుకుని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. ప్రభుత్వ మారినప్పుడు ఒడిదుడుకులు ఉంటాయన్న ఆయన త్వరలోనే నేత కార్మికుల సంక్షేమంపై ప్రణాళికలు అమలు చేస్తామన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే ఎన్నికలు వచ్చాయని, అయినా రెండుసార్లు పెండింగులో ఉన్న బతుకమ్మ చీరల బకాయిలు ప్రభుత్వం



చెల్లించిందన్నారు. ఇప్పటికే నాలుగు కోట్ల పైచిలుకు యారణ్ సబ్సిడీ, త్రిఫ్ట్ పథకం కింద రెండున్నార కోట్ల రూపాయలకు పైగా ప్రభుత్వం నేతన్నలకు అందించిందన్నారు. 37 మంది యువకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి కొత్త నైపుణ్యాలు నేర్చుకొని వచ్చి, పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. టెక్స్టైల్ పార్క్ , అపారల్ పార్కులను పరిశీలించామని, 60 ఎకరాల్లో కొత్త పరిశ్రమల పెట్టుబడులకు అనుమతులు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. పాత పద్ధతులను అనుసరిస్తూనే, పోటీ ప్రపంచంలో కొత్త ఉత్పత్తులు, కొత్త ఒరవడులకు శ్రీకారం చుట్టేందుకు నేతన్నలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వచ్చే జాతీయ చేనేత దినోత్సవం లోగా కొత్త పుంతలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ దేశంలోనే ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నేత, మరమగ్గాల కార్మికులను సన్మానించి, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు ఆది శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, అనుబంధ పరిశ్రమలపై ఆధారపడ్డ కార్మికులకు, ఆసాములకు, యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్ లోని చేనేత సొసైటీలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఆయన పాలు పంచుకున్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెలిచాల రాజేందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచ శ్రీనివాస్, మాజీ పవర్లూమ్, టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, జౌళి శాఖ జిల్లా అధికారి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలే చేనేత ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నేత కార్మికుల కష్టంతో వెలువడే ఉత్పులను ప్రచారం చేయడానికి మనకన్నా పెద్ద బ్రాండ్ అంబాసిడర్లు ఉండరు కాబట్టి చేనేత వస్త్రాల ప్రచారానికి చేనేత కార్మికులే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, చేనేత కార్మికుల కష్టంతో వెలువడే ప్రతి ఉత్పాదనకు వారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని, ఆ దిశగా వారిద్వారా ఉత్పత్తి కాబడే వస్త్రాలను వారే దరిస్తూ వాటి ద్వారా సమకూరే సౌకర్యాలను గురించి వారే ప్రచారం చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో చేనేత స్టాల్ ను ఏర్పాటుకు నేత కార్మికులు సుముకంగా ఉన్నట్లయితే స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. నేత కార్మికుల ద్వారా ఉత్పత్తి కాగా మిగిలిన వాటితో చిన్న చిన్న బ్యాడ్జీల వంటి వాటిని కూడా ఉత్పత్తి చేసి వాటిని రాష్ట్ర మరియు జాతీయ ఫార్మేషన్ డే కార్యక్రమంలో వినియోగించేలా నేత కార్మికులు కృషి చేయాలని తెలిపారు. నేత కార్మికులు ఉత్పత్తి చేసే వాటికి ప్రభుత్వం పర్చేస్ ఆర్డర్ ఇస్తుందనే దిశగా ఎదురుచూడకుండా ప్రస్తుత మార్కెట్ కు అనుగునంగా ఉత్పత్తులు చేస్తూ



అభివృద్ధి దిశగా పయనించాలని సూచించారు. సంక్షేమ పథకం క్రింద ఉండే వసతి గృహలకు అవసరమయ్యే దరి, బెడ్ షీట్ లు, కర్టన్ లు, డోర్ మ్యాట్ మొదలగు వాటిని కొనుగోలు చేయడానికి పర్చేసింగ్ కమిటీ సభ్యులుగా స్థానికంగా మనమే ఉంటాం కాబట్టి సాధ్యమైనంత వరకు సొసైటీల ద్వారా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని, చేనేత ఉత్పాదనలకు మరింత డిమాండ్ పెరిగే కొత్త రంగులు వాడి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఓలంపిక్ వరకు మన చేనేత రంగం ద్వారా ఉత్పత్తి చేయబడే వస్తువులు వెలుతున్నాయని తెలిపారు.డిసిసి చైర్మన్ కోడూరు రవీందర్ మాట్లాడుతూ, అంతరించి పోతున్న కళగా చేనేత వృత్తి మారుతుందని, వ్యవసాయం తర్వాత అంత ప్రాచుర్యం పొందిన చేనేతరంగంపై యువకులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మగ్గాలు నడవడవకుండా పోవడానికి ముందే తగిన చర్యలపై పునరాలోచి ంచాలని అన్నారు. సుమారు వంద కోట్ల టర్నోవర్ ఉందని, మరింత దృష్టి సారించి నట్లం ఐతే ఇంకా అభివృద్ధి చెందవచ్చునని తెలిపారు. పద్మశాలిలతో పాటు ఇతర కులాల వారు మొగ్గుచూపుతున్న చేనేత వృత్తికి పునరుజ్జీవం పోసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా అవసరమైన సహాయ సహాకారాలను అందిస్తానని, పంట ఋణాన్ని ఏ విధంగా రైతులకు అందించడం జరుగుతుందో అదే విధంగా చేనేత కార్మికులకు అందేలా సహకారం అందిస్తానని తెలిపారు. యువత చేనేత రంగంపై దృష్టి సారించాలని, వ్యాపార కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు, నిర్వహణ మూలధనం కింద క్యాష్-క్రెడిట్ ల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. నగర మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ, భారతదేశంలో చేనేత కు ప్రత్యేక స్థానం ఉందని, చేనేత కార్మికుల అభివృద్ధి భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యల దిశగా కృషి చేయాలని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత చేనేత రంగాన్ని మరింత ప్రోత్సహించే కార్యక్రమాలు వచ్చాయని, అదే విధంగా పోటీ ప్రపంచంతో పోటీ పడేలా నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో చివరగా వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, చేనేత కార్మికులను సత్కరించారు. అనంతరం పావలా వడ్డీ పథకం 2021-22 సంవత్సరానికి గాను 20 సంఘాల కు రూపాయలు 16 లక్షల 19 వేల 011 ల చెక్కును అందజేసి చేనేత స్టాళ్లను సందర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఏడి హ్యాండ్ లూమ్ చరణ్, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ సువార్తా, సంక్షేమ అధికారి సరస్వతి, బిసి వెల్ఫేర్ అధికారి అనీల్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బుదవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 37చెక్కులు 37,04, 292విలువగలవి పంపిణి చేశారు. అనంతరం పంపు గౌస్ వద్దగల నర్సరీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో పరిశుభ్రత పాటించాలని అలాగే ప్రతి ఇంటి ఆవరణలో 5 మొక్కలను నాటలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యంగా



ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పరిశుభ్రత పైన శ్రద్దవహించాలని సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో స్వరూప, మండల అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారయణ గౌడ్, గోగూరి మహిపాల్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి, జీవన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, భూషణ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన పాలన... లోపించిన నిర్వహణ

**(మొదటి పేజి తరువాయి)**

ఇదే తీరును ఎల్లారెడ్డిపేట పల్లె ప్రకృతి వనం రోడ్డు ప్రారంభంలోని మురుగు కాలువ పై కప్పు దంసమైన పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడని పల్లె ప్రకృతి వనం సందర్శకులు అంటున్నారు.

## ప్రమాదకరం.. ప్రకృతి వన పయనం..

మండల కేంద్రంలోని గిద్ద చెరువు అనుకొని నాలుగున్నర ఎకరాల స్థలంలో అందమైన బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి అందులో చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేశారు. అలాగే ఉదయం సాయంత్రం ఎక్సర్సైజ్ చేసేందుకు సైతం ఏర్పాట్లు చేశారు. పీపీవీ రోడ్డు ప్రారంభంలో ఉన్న పెద్ద మురుగు కాల్వ పైకప్పు ధ్వంసమవ్వడంతో ఇటీవలే ఒకేదే అందులో పడింది. దాని పోలీసులు ఎస్కవేటర్ సాయంతో బయటకు తీశారు. నిత్యం సాయంత్రం తమ పిల్లలను బైక్ లపై ఆడుకునేందుకు సేద తీరేందుకు పార్కుకు తీసుకు వస్తుంటారు. రాత్రి చీకటి సమయంలో ఇంటికి వెళుతుంటారు. ధ్వసరమైన మురుగు ఎలాంటి ప్రమాదాన్ని తెస్తుందోనని అక్కడికి వచ్చేవారు భయపడుతున్నారు. ప్రమాదం జరిగినా పైకప్పును వేయడంలేదని ఇదివరకే దాన్ని గూర్చి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని స్థానికులు అంటున్నారు.

# మార్కెట్ చైర్మన్ నియామకంలో విధేయతకే పట్టం

**సూర్య, జమ్మికుంట**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో విశ్వాసం కలిగించడానికి నిజమైన, స్వచ్ఛమైన నాయకులకు మాత్రమే నామినేటెడ్ పదవులు వరించనున్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి అమెరికా పర్యటన లో ఉండగా ఆయన తిరిగి రాష్ట్రానికి వచ్చిన తర్వాత ఈ శ్రావణమాసం లోనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు సమాచారం.

## మార్కెట్ చైర్మన్ కు రిజర్వేషన్ వర్తింపు..

ప్రతిష్ట కలిగిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం పదవీకాలం పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరగాలని లక్ష్యంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేయడంతో ప్రస్తుతం ఆ రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. రిజర్వేషన్లలో మొదట బీసీ జనరల్ కావడంతో జమ్మికుంట మండలం విలాసాగర్ కు చెందిన పింగిలి రమేష్ మార్కెట్ చైర్మన్ గా 9.6.2016 నుండి 8.6. 2018 వరకు తన పదవీ కాలాన్ని పూర్తి చేశారు. అనంతరం బీసీ మహిళా కోటాలో చైర్ పర్సన్ గా పట్టణానికి చెందిన పొనగంటి శారద మల్లయ్య 5.9.2018 నుండి 4.9.2020 వరకు రెండేళ్ళు బాధ్యత పూర్తి చేశారు. అనంతరం జనరల్ కోటాలో వీణవంక మండలం చల్లూరు కు చెందిన వాలా బాలకిషన్ రావు 20.10.2020 నుండి 19.10.2022 వరకు మార్కెట్ చైర్మన్ గా వ్యవహరించారు. ప్రస్తుతం ఎస్సీ మహిళకు రిజర్వేషన్ వర్తించగా అప్పటినుండి సాధారణ ఎన్నికలు వివిధ కారణాల వల్ల చైర్మన్ తో పాటు పాలకవర్గ నియామకం నిలిచిపోయింది.

## ప్రధాన పోటీలో నలుగురు.....

మార్కెట్ చైర్మన్ ఎస్సీ మహిళ కు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నలుగురు ప్రధాన దళిత నాయకులు తమ సతీమణి ని చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. జమ్మికుంట పట్టణానికి చెందిన న్యాయవాది మొలుగురి సదానందం గతంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షునిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి తన భార్య పద్మావతిని మార్కెట్ చైర్మన్ గా ఎంపిక చేయించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు. మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గూడపు సారంగపాణి తనకున్న అనుభవంతో కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకుంటూ తన భార్య గూడెపు లీల నియామకం కోసం ప్రయత్నిస్తున్నాడు. వావిలాల మాజీ ఎంపిటిసి పుల్లూరు సదానందం తన భార్య పుల్లూరు స్వప్న కోసం తనదైన శైలిలో పావులు కదుపుతున్నాడు. మాజీ మార్కెట్ డైరెక్టర్ సుంకరి రమేష్ తన సతీమణి ఉమామహేశ్వరిని చైర్ పర్సన్ గా ఎంపిక చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వీరంతా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ బాబు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు కోరుతూ తమకున్న అర్హతలను వారి ముందు ఉంచుతున్నారు. వీరితోపాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ హైదరాబాద్ లో పార్టీ అగ్ర నేతలను కలుసుకొని తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థిస్తూ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అతి త్వరలోనే జమ్మికుంట మార్కెట్ చైర్మన్ నియామకం చేపట్టే అవకాశం ఉండడంతో ఆశావాహులందరూ తమ ప్రయత్నాలు పట్టు విడవకుండా కొనసాగిస్తున్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే ను కలిసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా నూతనంగా నియామకం అయిన పద్మారావు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను జగిత్యాల లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట డిప్యూటీ రేంజర్ అరుణ్ కుమార్ ఉన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ప్రథమ

# జాతీయ స్థాయి ఓపన్ కరాటే చాంపియన్షిప్ పోటీలలో పతకాలు

**సూర్య కరీంనగర్ జిల్లా**

కరాటే అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి పొందిన క్రీడా అని మరియు ప్రపంచ వ్యాప్తంగా చాలా గుర్తింపు పొందిన క్రీడగా పేరుగాంచినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు . కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జి.ఆర్.ఆర్ కరాటే అకాడమి వారు నిర్వహించిన మొదటి జాతీయ స్థాయి ఓపన్ కరాటే చాంపియన్షిప్లో పతకాలు సాధించడంపట్ల ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల



ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ఆగష్టు 4న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేటు కన్వెన్షన్లో నిర్వహించినటువంటి మొదటి జాతీయ స్థాయి కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి జయరామ్, 5వ తరగతి, కరాటేలోని కటా విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారని, యన్.పి క్రిష్ణచైతన్య, 7వ తరగతి, కరాటేలోని కటా విభాగంలో రజత పతకాన్ని గెల్చుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.బంగారు, రజత పతకాలు సాధించడంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి కుల సంఘాల నాయకులకు మండల్ రాష్ట్రీయ సమితి ఆద్వర్యంలో సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మండల్ రాష్ట్రీయ సమితి కార్యాలయంలో ఆగస్టు ఏడో భారత పార్లమెంట్ లో బిసి రిజర్వేషన్ అమోదం పొందిన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల్ రాష్ట్రీయ సమితి రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడ బిసి యోదులను స్మరించుకుంటూ వారి పేరు మీద అవార్డలను ప్రధానం చేయడం జరిగింది.బీసీ కులాల ఆద్వర్యంలో ఆగస్టు 7న బిసిల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ బిసి కులాల నాయకులకు బిసి యోధుల అవార్డును ప్రధానం చేసి సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల్ రాష్ట్రీయ సమితి రాష్ట్రీయ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ఆగస్టు 7న భారత పార్లమెంటులో బీసీల కోసం బిందెశ్వరి ప్రసాద్ మండల్ సూచనతో 27% రిజర్వేషన్ ఆమోదం చేయడం జరిగింది ఆ రోజులు చేసిన రిజర్వేషన్ బీసీలకు విద్యలో ఉద్యోగాలలో అనేక సత్ఫలితాలు ఇవ్వడం జరిగింది కానీ ఈరోజు బీసీ జనాభా ఈ సమాజంలో 50 శాతం ఉన్నప్పటికీ నేటికీ అదే



రిజర్వేషన్ కొనసాగడం దురదృష్టకరం బీసీలు జనాభాలో 50 శాతం బీసీ రిజర్వేషన్ శాతాన్ని కూడా పెంచవలసిన అవసరం ఉంది తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ చేసిన డిక్లరేషన్ ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి తెలంగాణలో సంపూర్ణ కుల గనుల చేసి బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా రావలసిన రిజర్వేషన్ను వర్తింపజేయాలి అదే మండల రాష్ట్రీయ సమితి డిమాండ్ అనే విషయాన్ని తెలియపరచుతూ బీసీలలో ఇంకా వెనుకబడి ఉన్నటువంటి ఎంబిసిల అభివృద్ధి కోసం కూడా సమగ్రమైన కార్యాచరణ ప్రభుత్వాలు చేపట్టాల్సిన అవసరం ఉంది తద్వారానే బీసీలు రాజకీయంగా ఆర్థికంగా బలపడేటువంటి అవకాశం ఉంటుంది కానీ ఏ ప్రభుత్వం అయినా బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుంటున్నారు ఇది ఇక చెల్లదు బీసీ సమాజంలో గతం కంటే ఇప్పుడు మెరుగైన చైతన్యం వచ్చింది బీసీల ఓట్లు బీసీలే వేసుకునే పరిస్థితి వచ్చింది రాజకీయ పార్టీలు బీసీలతో చెలగాటలాడాలని చూస్తే వారు కాలగర్భంలో కలిసిపోక తప్పదు ఆగస్టు 7 బీసీల దినోత్సవంగా బీసీ కులాలలో ఉన్నటువంటి యోధుల పేరుమీద బీసీల హక్కుల కోసం పని చేసే వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రధానం చేసి సన్మానించుకోవడం బీసీలలో ఒక చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం మండల్ రాష్ట్రీయ సమితి చేస్తుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల్ రాష్ట్రీయ సమితి రాష్ట్ర నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, బిసి సంఘాల నాయకులు తూల భాస్కర్ రావు, మర్రి శ్రీనివాస్ యాదవ్, కొత్త అనీల్, పూదరి రాజేశ్వరి గౌడ్, భార్గవి, కోట సిరి శంకర్, కనకయ్య, బాబుజాని, జాకనపల్లి శంకర్, పోలవేణి సంపత్ యాదవ్, గాలి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

**- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి:ఆర్. శ్రీనివాస్ రావు**

**సూర్య - మానకొండూర్ :**

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందచ్చని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఆర్. శ్రీనివాసరావు రైతులకు సూచించారు.మానకొండూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఆయిల్ పామ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఆర్. శ్రీనివాస్ రావు మాట్లాడుతు ఆయిల్ పామ్ రైతులకు భావితరాల పంటగా పెర్కొన్నారు. సాంప్రదాయ మానె గింజల కంటె 4 మంచి 5 రేట్ల అధిక దిగుబడి ఉంటుదన్నారు. పంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు, దిగుబడి వచ్చు విధానం, అమ్ముకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం, మొక్కకు ఇవ్వవలసిన పోషకాలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు గెలలు కోసె విధానం, అంతర పంటల నుంచి వచ్చె ఆదాయం పై క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వం నుంచి కల్పించిన సబ్సిడీని ఉపయోగించుకొని రైతులు ఈ పంటకు నాటుకోవల్సిందిగా కొరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉద్యాన అధికారి బి. రవళి, లోలియా గ్రూప్ మేనేజర్ కే.భరత్, ఏఈఓ రాజకుమార్ ఎఫ్ పి ఓ చైర్మన్ పాకాల పురుషోత్తం రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.






## 9వ జాతీయ ఓబీసీ మహా సభలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆగస్టు 7న అమృత్ సర్ లో జరిగిన 9వ జాతీయ ఓబీసీ మహా సభలో కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 7 ఓబీసీ ల తలరాత మార్చిన రోజు అని అన్నారు. మండల కమిషన్ కృషితోనే ఓబీసీ లకు రిజర్వేషన్లు వచ్చాయని గుర్తుచేశారు. అందుకు ప్రతి సంవత్సరం అదే రోజున జాతీయ ఓబీసీ మహా సభలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి 50 శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్, నాయకులు బోనేల భాస్కర్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ( అటానమస్ ) నూతన ప్రిన్సిపాల్గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ యాం సాని సత్యనారాయణని బుధవారం ఎస్.ఆర్.ఆర్ కాలేజ్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కళాశాల పూర్వ విద్యార్థులు ,పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు , జిల్లా యువజన అవార్డు గ్రహీత వొడ్నాల రాజు, వీరితో పాటు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ ఉద్యమ కారులు నారదాసు వసంత రావు , బిఆర్ఎస్వి నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్ , జాతీయ ఇందిరాగాంధీ అవార్డు గ్రహీత బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ కలిసి ముందుగా ఎస్.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కు పుష్ప గుచ్ఛమ్ ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.

## పరామర్శ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణలోని తీగలగుట్టపల్లి డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మూల రవీందర్ రెడ్డి తల్లి మూల సుగుణమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం సుగుణమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## ముర్రు పాలు బిడ్డలకు అత్యంత శ్రేయస్కరం

**- ఐసీడీఎస్ సూపర్ వైజర్ శశి**

**సూర్య, చొప్పదండి**



పుట్టిన బిడ్డలకు ముర్రు పాలు అత్యంత శ్రేయస్కరం అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శశికిరణ్మయి అన్నారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 14 అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ అమ్మ భగవాన్ భక్త బృందం వారు గర్భిణీ స్త్రీ లకు శ్రీ మంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రు పాల ప్రాముఖ్యత, నార్మల్ డెలివరీల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో శ్రీ అమ్మ భగవాన్ భక్త బృందం, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శశి కిరణ్మయి,ఐసిపిసి కవిత,కౌన్సిలర్ నలమాచు జ్యోతి,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి చౌరస్తా వద్ద బుధవారం తిమ్మాపూర్ సిఐ ఆటో డ్రైవర్లకు చౌరస్తాలో ఏ విధంగా యూ టర్న్ తీసుకోవాలి అలాగే విద్యార్థులను,కూలీలను తీసుకెళ్లే సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి ఎంతమందిని ఆటోలో ఎక్కించాలి అనే అంశాలపై, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చేరాలు, ఆటో డ్రైవర్ సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం 33 లక్షల 51 వేయి ఐదువందల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మానకొండూర్ నియోజకవర్గం లోని 178 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము , బందెల మహేందర్, పోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 8 ఆగష్టు 2024 4


## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - డీఎస్పీ రఘు చందర్

**సూర్య గొల్లపల్లి**

ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ అన్నారు. గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం, కళాబృందం తో కలిసి ట్రాఫిక్ నియమాలు గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాల, నూతన చట్టాలు గురించి బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవ చ్చునితెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం,



యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటా మన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటో లు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసు కోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదం జరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరు వాహన నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్సై సతీష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లేశం, శ్రీనివాస్ షీ టీమ్ ఏ ఎస్ ఐ బెగ్, షి టీమ్, కళాబృందం సభ్యులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళలకు అన్నిరంగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లకు అన్ని రంగాల్లో అమలు చేయాలనే డిమాండ్తో హైద్రాబాద్ లోని గాంధీ భవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆధ్వర్యంలో మహిళా న్యాయం ఉద్యమం పేర నిరసన తెలపగా, జగిత్యాలకు చెందిన మహిళా కాంగ్రెస్ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను, ఆకృత్యాలను అమాయిత్యాలను వెంటనే నిలుపుదల చేయాలని, మహిళలపై అణచివేత వైఖరి బీజేపీ ప్రభుత్వంలో ఇంకెంత కాలం ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అమలుచేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, రాయికల్ మండల అధ్యక్షురాలు భారతి, జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు అనిత తదితరులున్నారు.

## అమృతంవంటి తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని మన్నేగూడెం, కాచారం గ్రామాలలో బుధవారం రోజు తల్లిపాల వారోత్సవాలు ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఐ సి డి ఏస్ సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే తల్లిపాలు త్రాగించాలని,అమృతం లాంటి తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని అన్నారు. తల్లిపాలు త్రాగించటం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహి స్తున్నామని,ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాల చక్కటి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు శ్రీలత, ఎం ఎల్ హెచ్ పీ సుజాత,అంగన్వాడి టీచర్ లు ఆశా వర్కర్ లు సుజా త, రమా దేవి,కవిత,వినోద,లక్ష్మి,సులోచన,వి ఓ ఏ లు సంజ్య, మమత, సర స్వ తి, ఆయాలు, కిషోర భాలికలు, భాలూరు, తల్లులు ,బాలింతలు, పాల్గొ న్నారు.

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

**సూర్య -కోరుట్ల**



అమ్మపాలుఅమృతతుల్యమని డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 22వ వార్డు లోని అంగన్వాడీ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ సి డి ఎస్ మెట్పల్లి ప్రాజెక్టు సిడిపిఓ మనీ ,డాక్టర్ అనిల్ కుమార్, వార్డు కౌన్సిలర్ మాడవేణి. నరేష్ లు,హాజరై మాట్లాడారు. తల్లిపాల విశిష్టతను డాక్టర్ అనిల్ కుమార్ వివరించారు. తల్లిపాల గురించి అదేవిధంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ నరేష్ మాట్లాడుతూ ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీవరకుతల్లిపాలవారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని నరేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సాయిశ్వరీ, ఏఎన్ఎంరజిత ,ఆశ వర్కర్ విజయలక్ష్మి , ఆయమ్మ రాణి పాల్గొన్నారు.

## జగిత్యాల లో సైబర్ మోసం.

### - ఉద్యోగి ఖాతా నుండి 40 వేలు మాయం

**సూర్య జగిత్యాల**

సారంగాపూర్ మండల ఎంపీడీవో ఆఫీస్ లో టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ర్యాగల్ల శివప్రసాద్ బుధవారం సైబర్ మోసానికి గురయ్యాడు. వాట్సాప్ లో వచ్చిన ఓ లింక్ బ్యాంక్ నుండి వచ్చిందే అనుకొని పొరబడి ఓపెన్ చేసి ఏటీఎం డీటెయిల్స్ ఎంటర్ చేసాడు. ఆ తర్వాత అరగంటకి శివ ప్రసాద్ అకౌంట్ నుండి విడతలవారీగా ఐదు సార్లు 5,000 రూపాయల చొప్పున ఒకసారి 15,000 రూపాయలు చొప్పున కట్ అయినట్లుగా మెసేజ్ లు వచ్చాయి. మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవు

### -ఆర్డీవో ఆనంద్ కుమార్

**సూర్య- కోరుట్ల**



స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కోరుట్ల ఆర్డిఓ ఆనంద్ కుమార్ బుధవారం పట్టణంలోని సాధన నర్సింగ్ హోమ్, మనోవారి హాస్పిటల్, కేశవ హాస్పిటల్ తో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రులను కోరుట్ల ఆర్డిఓ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు తనిఖీ చేశారు. పి సి పి ఎన్ డి టి 94 ఏ సి టి ఆక్ట్ ప్రకారం సిటిజన్ చాటర్ అమలవుతుందా, ఫార్మ్ ఎఫ్ సబ్మిట్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గర్భస్థ పిండం లింగ నిర్ధారణ చేయడం నేరమని అవి నిర్ధారించినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ %ఖ% భూమేశ్వర్,తరాల శంకర్, హెల్త్ సూపర్వైజర్స్ ఇందివర శ్యామ్ ,శ్రీనివాస్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యా మండలం లోని పూడూరు గ్రామానికి చెందిన కందుల రాజశేఖర్ గౌడ్ ను గత మూడు రోజుల క్రితం అతి కిరాతకంగా కొందరు వ్యక్తులు హతమార్చిన విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ మృతుని తల్లి రోదన కంటతడి పెట్టించింది. రాజశేఖర్ గౌడ్ ను అతి కిరాతకంగా ఉన్మాదంగా హత్య చేసిన వారు ఎవరైనా, ఎంతటి వారైనా దోషులకు శిక్ష పడే వరకు మీతో పాటు మేము ఉంటామని మనోధైర్యంగా ఉండాలని మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొనుగోటి కృష్ణారావు, బొరాస మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొండగట్టు దేవస్థానమాజీ డైరెక్టర్ ఒల్లాల లింగాగౌడ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కుంట మల్లేశం, రైతు విభాగం అధ్యక్షులు బండి రాజు, నాయకులు నీలగిరి విద్యాసాగర్ రావు, ఆకునూరి మల్లయ్య, అనిల్, మహేష్, ఆసిమ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

**సూర్య మల్లాపూర్**

తల్లి పాలే బిడ్డకు శ్రేష్టమైనవని ఐసీడీఎస్ సూపర్వైజర్ భారతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రేగుంట గ్రామంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నవజాత శిశువు కు తల్లిపాలు అమృతంతో సమానమని అధికంగా పోషక విలువ కలిగి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని వాటి ప్రత్యేకత, ప్రయోజనాలను తల్లులు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినిత, ఎంఎల్ హెచ్ పి భాను శ్రీ, ఏఎన్ఎం రాధ, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఏస్ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

**సూర్య మేడిపల్లి**



బిమాదిగ జాతి పితామహుడు మంద కృష్ణ మాదిగ పోరాటంతో ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనంతో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ అవసరమని ఇచ్చిన తీర్పు కు మాదిగలు,మాదిగ ఉపకులాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 12న ఉమ్మడి మేడిపల్లి మండలంలో నీ స్థానిక పీ ఎన్ ఆర్ గార్డెన్ లో జరుగబోయే ఎం ఆర్ పి ఏస్ విజయోత్సవ సభ కు భారీగా జనం తరలి రావాలని మండలంలోని కొండాపూర్,పోరుమల్ల,కట్ల కుంట,తొంబరావు పేట్,మేడిపల్లి గ్రామాలకు బుదవారం రోజు వెళ్లి మాదిగజాతి పితామహుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటాన్ని బహుమానంగా ఇచ్చి ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మాజీ ఎంపీపీ మఖిలి ఇజ్రాయిల్,మాజీ సీనియర్ నాయకులు దువాస గంగాధర్,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం బీమారం మండల ప్రెసిడెంట్ బంగారు దీపక్,ఎం ఆర్ పి ఎస్ మేడిపల్లి మండల ప్రెసిడెంట్ డప్పు ప్రేమ్ సాగర్,బీమారం ప్రెసిడెంట్ చీలివేరి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి మఖిలీ కుమార్,స్వామి,ఆయా గ్రామాల కులపెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకుమార్కెట్ వ్యాల్యూ ప్రకారం నష్ట పరిహారం అందించాలి

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మున్సిపాలిటీలో విలీన గ్రామమైన ఏ కి న్ పూర్ ఐదవ వార్డు కు సంబంధించిన భూములు పక్కపక్కనే ఉండి రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలో భారీ వ్యత్యాసం ఉండడంతో నేషనల్ హైవే 63 బైపాస్ నిర్మాణంలో తక్కువ ధరలో తమ విలువైన భూములు కోల్పోతున్నామని ప్రస్తుత రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ప్రకారం సరిచేసి తమకు నష్టపరిహారాన్ని చెల్లించాలంటూ కోరుట్ల ఆర్డిఓ కార్యాలయం ముందు రైతులు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 2018లో తమ గ్రామాన్ని కోరుట్ల మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు తమ భూముల విలువ బయట మార్కెట్లో ఒక గజానికి20వేల నుండి సుమారు 50 వేల వరకు ధర పలుకుతున్నదని అదేవిధంగా గ్రామంలో భూముల విలువలను రెవెన్యూ అధికారులు గానీ రిజిస్ట్రేషన్ అధికారులు గానీ తమ విలువైన భూములకు ధరలను నిర్ణయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో రిజిస్ట్రేషన్ ప్రకారం గజానికి 600 కాగా ఎకరానికి ఆరు లక్షలు మాత్రమే ఉన్నదని ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువల ప్రకారం సంబంధిత అధికారులు భూమి విలువలను అంచనా వేసి తమకు తగిన నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.



# చేనేత రంగ సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

సూర్య, హుజురాబాద్ రూరల్:



సమాజంలో రెక్కల కష్టంపై బతుకులు ముందుకు వెల్లదీసే చేనేత రంగం సమస్యల పరిష్కారం పై కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వహిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను బిజెపి ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన చేనేత కార్మికుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. చేనేత వస్తువుల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి 2015 ఆగస్టున జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అధిక నాణ్యత గల చేనేత ఉత్పత్తుల బ్రాండింగ్ కోసం ప్రధాని మోదీ భారత చేనేత బ్రాండ్ ను ప్రారంభించారని తెలిపారు. దేశవ్యాప్తంగా చేనేత రంగాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నేత కార్మికుల సంక్షేమం కోసం 4 ముఖ్యమైన పథకాలను అమలు చేస్తుందన్నారు. సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం, చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకం (హెచ్.డబ్ల్యు.సి.డబ్ల్యూ.ఎస్), నూలు సరఫరా పథకాలను తీసుకువచ్చిందన్నారు. అలాగే హత్కర్గా సంవర్ధన్ సహాయత (హెచ్ఎస్) ప్రోగ్రాం కింద భారత ప్రభుత్వ వాటా చేనేత కార్మికుల సేవా కేంద్రం ద్వారా సరఫరాదారులకు విడుదలవుతుందని అన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నైపుణ్య అభివృద్ధి, హత్ కార్గ సంవర్ధన్ సహాయత, ఉత్పత్తి అభివృద్ధి, సాధారణ సౌకర్యాల కేంద్రం (సి.ఎఫ్.సి) తదితర కార్యక్రమాల కోసం బివిల్సీ కి రెండు కోట్ల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఒక "డై హౌస్" ఏర్పాటుకు 50 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాల్సి ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పనిచేస్తుందని అన్నారు. చేనేత రంగాన్ని, నేత కార్మికుల సమస్యలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. నేత కార్మికులు ఉపాధి కోసం రోడ్డెక్కిన కనికరం చూపలేని పరిస్థితిలో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉండడం దారుణమని అన్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో చేనేత రంగానికి, నేత కార్మికులకు ఉపాధి లేక ఆందోళన చెందుతున్నారని, వాళ్ల సమస్యను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు. నేత కార్మికుల సంక్షేమ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, సాయి బాబా, జీడి మల్లేష్, వేల్పుల కుమార్, బండారి లావణ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు జడల చిరంజీవి పాల్గొన్నారు.

# ముర్రుపాలు బిడ్డకి సంజీవని లాంటివి

## - హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

సూర్య, జమ్మికుంట రూరల్



ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వావిలాలలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవలలో భాగంగా పాలిచ్చే తల్లులకు గర్భవతులకు, తల్లి పాల ప్రాముఖ్యత పై హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ శిశువుకి ముర్రుపాలు అమృత%శీ% లాంటివని అన్నారు. తల్లిపాల వల్ల బిడ్డకి వ్యాధి నిరోధకశక్తి పెరుగుతోందని, అందువల్ల బిడ్డ జబ్బులకు గురి కాకుండా వుంటారని, రోజుకి 8 నుండి 10 సార్లు బిడ్డలకి తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని, తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని తల్లులకి సూచించారు. తల్లిపాలలో అనేక రకలైన పోషకాలు విటమినులు ఉంటాయి. తల్లిపాలు ఇవ్వటం వల్ల తల్లులకి గర్భశయ క్యాన్సర్ నుండి రక్షించబడతారని అన్నారు. ఉభయాకాయం రాదని, తల్లికి బిడ్డకి ప్రేమ, ఆప్యాయత, అనురాగం పెరుగుతాయి అన్నారు. గర్భాశయ రక్తస్రావ ప్రమాదం నుండి రక్షింపబడుతారని తల్లులకి గర్భవతులకి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. మోహన్ రెడ్డి, ఏఎన్ఎం రమ, ఆశాకార్యకర్తలు, అంగన్ వాడి టీచర్స్, పాలిచ్చే తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో గద్దరన్న పాట ఆవిష్కరణ

సూర్య, వీణవంక



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ గద్దరన్న పై వ్రాసి, పాడిన పాటను గద్దరన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా రవీంద్ర భారతి హైదరాబాద్ లో జరిగిన ప్రథమ వర్ధంతి సభలో ఆవిష్కరించారు. గద్దర్ కుమారుడు సూర్యం, కూతురు వెన్నెల, అరుణోదయ సాంస్కృతిక ప్రజా గాయకురాలు విమలక్క, వంగపండు ప్రసాద్ కూతురు వంగపండు ఉషక్కల చేతుల మీదుగా సీడీని ఆవిష్కరణ చేశారు. గోనెల గళం అనే యూట్యూబ్ ఛానల్ లో ప్రసారమవుతుందని తెలిపారు. సూర్యం, వెన్నెల, విమలక్క, ఉషక్క, గద్దర్ ఫౌండేషన్ నిర్వాహకులు గోనెల సమ్మన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, పాత్రికేయులు, రచయితలు, వివిధ సంఘాల నాయకులు, గద్దరన్న అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రంలో రుద్ర కమ్యూనికేషన్ యందు ఆర్టీసి కార్గో పాయింట్ ను బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్గో మేనేజర్ వి. రామారావు లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ అమలు చేస్తున్న కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణలోని అన్ని పట్టణ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా పార్సిల్స్, కొరియర్లు తక్కువ చార్జి తో పాటు వేగంగా రవాణా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సేల్స్ టీమ్ లీడర్ రాజు, అన్వేష్, చంద్రమొగిళి, నీల కుమారస్వామి, తాళ్లపల్లి మహేష్, కృష్ణ చైతన్య, రాపర్తి వేణు, రాపర్తి సంపత్, దాసారపు ప్రభాకర్, నాగిడి సంజీవరెడ్డి, సాహెబ్ హుస్సేన్, సంపత్, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## - బిజెపి ఎస్సీ మోర్చా

సూర్య, హుజురాబాద్



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు మేలు చేస్తామని చెప్పి చేవేళ్ల డిక్లరేషన్ ప్రకటించి ఎన్నికల తర్వాత వాటిని అమలు పరచక కాంగ్రెస్ పార్టీ ఎస్సీలను మోసం చేస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య ఆరోపించారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చేవేళ్ల ఎస్సీ డిక్లరేషన్ ను అమలు పరచాలని కోరుతూ హుజురాబాద్ తహశీల్దారు కే. కనుకయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేవేళ్లలో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ అనుగుణంగా నిర్ణయాల అమలు పరచాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు ను విమర్శించి ఆ స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పి ఇప్పటికీ ఆ మాట మరిచిపోయారని అన్నారు. ఎస్సీ ఉప కులాలు మాల, మాదిగలకు కార్పొరేషన్ లకు నిధులు మంజూరు చేస్తామని చెప్పి చేయలేదని అన్నారు. ఎస్సీల ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయలేదని, ఉప కులాల వారికి ఎలాంటి చేయూతనందించలేదని, రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు నరాల రాజశేఖర్, మొలుగూరి నగేష్, రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, టి. శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, శశిధర్, సబ్బని రమేష్, క్యాస వెంకటేష్, పర్థం రాము, తుర్పాటి సాయి, పర్థం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్యాన్నదానం

సూర్య, జమ్మికుంట



జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఓనం సందర్భంగా మాల వేసుకున్న స్వాములకు నిత్య బిక్ష కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం కొండపల్లి అనిల్ కుమార్ - శిరీష దంపతులు వారి తల్లి అంజలీ దేవి, నిమ్మతి సదయ్య - రమ దంపతులు వారి కుమారులు రాము, శంకర్ మహా బిక్ష దాతలుగా ఉన్నారు. అలాగే కొండి శ్రీధర్, స్వప్న శ్రీధర్ పుట్టిన రోజు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా భిక్షాదాతగా ఉన్నారు. సుమారు 45 రోజులపాటు ఆలయంలో స్వాములకు నిత్య బిక్ష కార్యక్రమం కొనసాగుతుందని, దాతలు ముందుకు వచ్చి అన్నదానం కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

# చింతకుంటలో సహకార సంఘం సమావేశం

సూర్య కొత్తపల్లి



కొత్తపెల్లి మండలం చింతకుంట గ్రామంలో పరస్పర పొదుపు సహకార సంఘం ఏడవ వార్షిక సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి పలువురు జిల్లా ఉత్తమ రైతులు పాల్గొని వివిధ సూచనలు సలహాలు ఇచ్చారు. జిల్లా ఉత్తమ ఆదర్శ రైతు నాయకులు రైతులు సహకార సంఘాల బోలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఆదర్శ రైతు ఉత్పత్తి దారుల చింతకుంట సహకార సంఘం అధ్యక్షులు న్యాల మడుగు శంకరయ్య, సహకార భారతి జిల్లా అధ్యక్షులు తుమ్మ రమేష్ రెడ్డి మన ఆదర్శ రైతు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ బండ కిషన్ రెడ్డి , కో కన్వీనర్ చిట్కురి శ్రీనివాస్ , సహకార సంఘం డైరెక్టర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సంఘాన్ని సందర్శించిన ఆల్ఫోర్స్ విద్యార్థులు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 7వ తరగతి విద్యార్థులు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పాత మార్కెట్ వద్ద చేనేత సంఘాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మానవాళికి వస్త్రాన్ని అందించిన ఘనత నేతన్నలదని చెప్పారు. ముచ్వెన్నల జెండా నేసిన నేతన్నలను మన అందరం గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చేనేతలు కేవలం భౌతిక వృత్తే కాదని, కళాత్మకం, నైపుణ్యంతో కూడిన పని అన్నారు. ఈ పని నేర్చుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుందని అన్నారు. చేనేత కుటుంబ సభ్యులే ఎక్కువగా ఈ కళను నేర్చుకుంటారని అన్నారు. చేనేత వస్త్రాలు ధరించి వారందరికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు సమస్యలు వివరించిన గ్రంథాలయ పోటీ పరీక్షల విద్యార్థులు

సూర్య జగిత్యాల



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను జిల్లా గ్రంథాలయ పోటీ పరీక్షల విద్యార్థులు బుధవారం కలిశారు. జగిత్యాల గ్రంథాలయం లో విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు అందుబాటులో లేవని,గ్రూప్ 1 మెయిన్స్,గ్రూప్ 2,గ్రూప్ 3 పరీక్షలు త్వరలో ఉన్నందున గ్రంథాలయం లో పాఠ్యపుస్తకాలు,ఇతర సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయ విద్యార్థులకు అవసరమైన వసతులు,పోటీ పరీక్షల పుస్తకాలు కల్పనను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో ఎమ్మెల్యే చొరవతో బిసి,ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు,పుస్తకాల ను అందుబాటులో ఉంచడం, మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించడం, ఎమ్మెల్యే డా.సంజయ్ సహాయ సహాయ సహకారాలు గుర్తు చేసుకొని ధన్యవాదాలు తెలిపారు

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## - స్వచ్ఛదనం పచ్చదనంలో నిర్లక్ష్యం వద్దు

సూర్య మల్లాపూర్



పల్లెలన్ని పచ్చదనంతో నిండి ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచదనం పచ్చదనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.గౌతమ్ రెడ్డి అన్నారు. మండలంలో స్వచ్ఛదనం పచ్చదనం పనులను పరిశీలించి ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతి కార్యదర్శులకు పలు సూచనలు చేసారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నిల్వ నీటి ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించటం



వంటి పనుల్లో నిర్లక్ష్యం వహించద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివొ రాజేందర్ రెడ్డి, ఎంపివొ జగదీష్, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.



## అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు, సహాయ పరికరాలు అందజేస్తాం

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయముల సముదాయంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాలు సహాయ పరికరాలు ఎంపిక శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ చేయుటకు గత రెండు రోజులుగా ఎంపిక కార్యక్రమాలు నిర్వహించాడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పరిధిలో శనివారం వరకు వివిధ వేదికలలో క్యాంపులు కొనసాగుతాయన్నారు.అర్హులైన వారు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అర్హులైన వారికి బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిళ్లు,చేతి కర్రలు, చంక కర్రలు వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిల్లు,రోలేటర్స్, వినికిడి యంత్రాలు దివ్యాంగులకు స్మార్ట్ ఫోన్లు ఇలా అనేక రకాలుగా వారికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇందుకోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించడం జరిగిందని, చిరు వ్యాపారాలు చేసుకునేందుకు సహాయం చేయడం జరుగుతుందన్నారు.ఈ క్యాంపులు మూడు నెలలు క్రితం రావాలని, ఎన్నికల కోడ్ వల్ల కొంత ఆలస్యమైందన్నారు.ఈ జిల్లాలో దివ్యాంగులకు సంబంధించిన 9వేల పైచిలుకు పెన్షన్లు వస్తున్నాయని, 1లక్ష 19 వేల పై చిలుకు మందికి వివిధ రకాల పెన్షన్లు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నెలలో సిరిసిల్ల లో 8 న కంటిచూపుకు, 21న వినికిడికి, 23న అర్థో, 28న మానసిక వికలాంగులకు సదరం క్యాంపులో నిర్వహించబడునని తెలిపారు.ప్రస్తుతం వేములవాడ నిర్వహిస్తున్న క్యాంపునకు రానివారు, చందుర్తి, ఎల్లారెడ్డిపేట,సిరిసిల్ల పట్టణంలలో నిర్వహించే క్యాంపునకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం జిల్లా పరిధిలో నమోదైన 16 వేలపై చిలుకు మంది దివ్యాంగులకు అన్ని ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ప్రస్తుతం ప్రతినెల మూడు లేదా నాలుగు సార్లు మీసేవలో దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లా ఆస్పత్రిలో క్యాంపులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు.ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు.

## తల్లిపాలతోనే రోగనిరోధక శక్తి పెరుగుతుంది

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.నవజాత శిశువులకు అందించే తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాల వారో త్సవాల్లో గర్భిణీలకు ,బాలింతలకు సూచించారు.ఈ సంధర్బంగా పలువురు మాట్లాడుతూ ప్రసవించిన గంట లోపే శిశువుకు ముర్రు పాలు పట్టించాలన్నారు. వీటిలో రోగ నిరోధక శక్తి అత్యధికంగా ఉండి, బాహ్య ప్రపంచం లోకి వచ్చిన చిన్నారులకు వ్యాధులు దరి చేరకుండా అడ్డు కుంటుందన్నారు. పుట్టిన నాటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికా హారం అందజేస్తారని వెల్లడించారు. అలాగే ప్రతి నెల బరువు తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కృపా, కార్యదర్శి ఐలయ్య, ఏఎన్ఎం క్షేమలత ,అంగన్వాడి టీచర్లు వరలక్ష్మి, అనుజ ,గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్

**సూర్య గంభీరావుపేట**



సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి లు హెచ్చరించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ నేత కేకే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కేకే ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదన్నారు.తోట ఆగయ్య మీ రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో ఒకసారి గుర్తు చేసుకోవాలంటూ ధ్వజమెత్తారు. కేకే మహేందర్ రెడ్డి చేయూత ఇవ్వకపోతే నీకు రాజకీయ భవిష్యత్తు ఎక్కడిది అంటూ కేకే పై అవాకులు చివాకులు చేస్తావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బిడ్డవై ఉండి బీసీలకు చేసిందేమీ లేదని అహంకారపు మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బెశరత్తుగా కేకే మహేందర్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఓడిపోయిన కూడా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి కేకే అని గుర్తు చేశారు. మరోసారి కేకే మహేందర్ రెడ్డి పై అనవసర ఆరోపణలు చేస్తే కోరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పరుశరాములు, చంద్రారెడ్డి, ఎడబోయిన ప్రభాకర్ జంగం రాజు నుశ్రత్ ఓరగంటి నరసింహులు రాజబోయిన లచ్చయ్య, అజ్మీరా భాస్కర్ నాయక్ లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ధర్నా.అరెస్టు

**సూర్య. ఇల్లంతకుంట**



దళితులకు అంబేద్కర్ అభయ హస్తం అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారం లోకి రాగానే మాట మార్చిందని నిరసిస్తూ మండల బిజెపి నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఏదుట బైటాయించి నిరసన తెలిపారు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నాయకులను అరెస్టు చేశారు.దళిత మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పిలుపుమేరకు మండల కేంద్రంలో బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షులు కట్కూర్ తిరుపతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ ఫారుఖ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మామిడి హరీష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్ని నెలలు అవుతున్నా కూడా దళితులకు ఆర్థిక ప్రణాళికలో నిధులు కేటాయించకపోవటాన్ని నిరసిస్తూ దళితులకు ఇచ్చిన హామీలు అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక చేయూత, దళితులకు శాశ్వత ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు, ఎస్సీ హాస్టల్ ల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని, కార్పొరేషన్ ద్వారా ఎస్సీ యువతకు ఉపాధి కల్పనకై 1000కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, బిజెపి మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొలనూరు ముత్తక్క, మండల ప్రధాన కార్యదర్శి తిప్పరాపు శ్రవణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వజ్జెపల్లి శ్రీకాంత్,సీనియర్ నాయకులు మేకల మల్లేశం, నాగసముద్రాల సంతోష్,పినకాసి అనిల్, బొల్లం రామ్ సాగర్, అంతగిరి అనిల్, దుర్మిట్ల శ్రీనివాస్, రాగుల శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను బాధ్యతగా నాటాలి

### -మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో రాజేశ్వర్

**సూర్య కోనరావుపేట**



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోనరావుపేట మండల ప్రత్యేక అధికారి వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులు పరిశుభ్రతను పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రత్యేక అధికారి రమేష్ తో కలిసి హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించడం అందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు సన్మానం

**సూర్య తంగళ్లపల్లి**



పద్మా నగర్ గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చేనేత కార్మికులను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మోర శ్రీకాంత్ మాట్లాడుతూ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టి నేత,చేనేత కార్మికులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షులు కందికట్ల ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట శ్రీహరి, కోశాధికారి సామల శ్రీనివాస్,సాంస్కృతిక కార్యదర్శి ఆడేపు అమర్,సహాయ కార్యదర్శి ఉడుత సంతోష్, కార్మికులు నారాయణ,మల్లేశం, ఆంజనేయులు, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో న్యాయవాదుల మౌన ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



కోర్టు ఉత్తర్వులను బేకాతరు చేస్తూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల బార్ అసోసియేషన్ చేపట్టిన విధుల బహిష్కరణ వారం రోజులకు చేరింది.సిరిసిల్ల కోర్టులో విధులను బహిష్కరించి న్యాయవాదులు తమకు న్యాయం చేయాలంటూ రోడెక్కారు.వారం రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం న్యాయవాదులు నోటికి నల్ల గుడ్డలు ధరించి పట్టణంలో మౌన ర్యాలీ చేపట్టారు.సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ న్యాయవాదులు నినాదాలు చేశారు.కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ క్రిమినల్ కేసులు బనా యిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులపై చర్యలు తీసుకోవాలని,న్యాయాన్ని కాపాడాలని బార అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి డిమాండ్ చేశారు.సమ్మెను మరింత ఉధృతం చేసేలా ఇండియన్ బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## తల్లి పాలే శిశువుకు ఆరోగ్య వంతం.

### - మండల వైద్యాధికారి కట్ట రమేష్

**సూర్య ఇల్లంతకుంట**



తల్లిపాలే శిశువు ఆరోగ్యవంతగా వుంటారని మండల వైద్యాధికారి కట్ట రమేష్ అన్నారు.బుధవారం మండలం లోని గాలిపల్లి లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లీ పాల వారోత్సవం లో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం లో నూతన వస్త్రాలు, పండ్లు, స్వీట్స్, బాలామృతాన్ని అందజేశారు.అనంతరం ఈ సందర్బంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్య వంతంగా వుండేలా పోషక విలువల తో కూడిన ఆహారం తీసుకోంటూ వైద్యుల సహాయాలు తీసుకోవాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలను మాత్రమే ఆహారంగా అందించాలని సూచించారు.ప్రభుత్వ ధవాఖానలో ప్రసూతి అయ్యేలా చూడాలని సంబంధిత సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ, జీవన జ్యోతి గ్రామైఖ్య సంఘాల అధ్యక్షురాళ్లు బట్టు పద్మ, ఏంద్ర ప్రమోద, అంగన్వాడీ టీచర్లు ఎస్. విజయ,డి.విజయ,ఏఎన్ఎం కవిత,ఆశకార్యకర్తలు సరిత, భారతి, లక్ష్మి, మహిళలు, గర్భిణీలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ సర్పంచ్

**సూర్య.. బోయిన్పల్లి**



రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో బోయినపల్లి మాజీ సర్పంచ్ సంబ లక్ష్మీ రాజం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. బోయినపల్లి గ్రామ లోని అభివృద్ధి పనులపై మంత్రికి వివరించారు. ఆయనతోపాటు అమ్మిగల్ల బాబు తదితరులు ఉన్నారు.

# హర్షిత చేతితో.. అపురూప చిత్రాలు

**- ఆమె వేళ్లు కదిపితే కమనీయ చిత్రాలు.. - జీవకళ ఉట్టిపడే చిత్రాలు గీస్తున్న హర్షిత**

**సూర్య, కోరుట్ల టౌన్**

**ఆమె చేయి ఓ రంగుల కుంచె.. ఆమె వేళ్లు కదిపితే అలా అద్భుత చిత్రాలు ప్రాణం పోసుకుంటాయి. ఆమె గీసే చిత్రాలలో జీవకళ ఉట్టిపడుతుంది.. ఆమె గీసిన చిత్రం ఛాయాచిత్రంతో పోటీపడుతుంది.. చిన్ననాటి నుండి తన ఊహల్లో మెదిలిన చిత్రాలను గీయడం ప్రారంభించి అంతలోనే అద్భుత చిత్రాలతో పాటు.. కుటుంబ సభ్యులు.. బంధువుల, నాయకుల చిత్రాలను అచ్చుగుద్దినట్లుగా గీచే కళను సొంతం చేసుకుంది.. అద్భుతమైన చిత్రాలతో అలరిస్తుంది.. కోరుట్ల పట్టణానికి చెందిన అల్లె హర్షిత..**

పట్టణానికి చెందిన అల్లె సతీష్ కుమార్–కావ్యశ్రీల మొదటి సంతానం అయిన హర్షితకు చిన్ననాటి నుండే బొమ్మలు గీయడం ఆసక్తిగా ఉండేది. దీంతో తల్లిదండ్రులు కూడా మంచి ప్రోత్సాహం ఇవ్వడంతో సొంతంగానే చిత్ర కళలో నైపుణ్యం సాధించింది. మొదట్లో దేవతలు, సీనరీల చిత్రాలను చూస్తూ గీయడం సాధన చేసి అనతి కాలంలోనే అద్భుత చిత్రాలెన్నో తన చేత్తే ఆవిష్కరింపజేసింది. బొజ్జ గణపయ్య అయినా.. ముగ్గురమ్మల మూలపుటమ్మ అయినా.. సామాజిక సందేశం అయినా.. చక్కని ప్రకృతి దృశ్యం అయినా హర్షిత చేత్తో గీస్తే అపురూప చిత్రంగా మారాల్సిందే.. మన మనసులో నిలిచిపోవాల్సిందే అన్నట్లుగా ఆమె చిత్రాలు ఉంటాయి. ఈ క్రమంలోనే తన పెద్దనాన్న అల్లె సంగయ్య మృతి చెందడంతో ఆయన జ్ఞాపకాలతో ఆయన చిత్రాన్ని గీచి ఔరా అనిపించుకుంది. అదే స్ఫూర్తిగా తన కుటుంబ సభ్యులు, బంధువుల చిత్రాలను సాక్షాత్కరింపజేసిన బాలతేజం మన హర్షిత అనడం అతిశయోక్తి కాదు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు చిత్రాన్ని గీచి ఎమ్మెల్యేకు బహుమతిగా అందించింది. ఇంత చిన్న వయస్సులో అంత గొప్ప ప్రతిభ చూపి అందమైన చిత్రాన్ని గీచిన హర్షితను ఎమ్మెల్యే నిండుగా అభినందించి, ఘనంగా సన్మానించారు. హర్షిత భవిష్యత్తులో ఈ రంగంలో మరింత ముందుకు సాగాలని, మరెన్నో అద్భుత చిత్రాలు గీచి అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇలా దేవతలు, దేశ నాయకుల, ప్రకృతి రమణీయ దృశ్యాలు, సామాజిక సందేశాత్మక చిత్రాలు, వ్యక్తుల చిత్రాలను గీస్తూ ముందుకు సాగుతున్న హర్షిత భవిష్యత్తులో గొప్ప ఆర్టిస్ట్ కావాలనుకుంటున్నది. ఎన్టీపీసి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలలో పాల్గొని ఫైనల్ చేరింది. అలాగే ఆన్లైన్ పోటీలో పాల్గొని ప్రైజ్ మనీతో పాటు ఎన్నో అవార్డులు, సర్టిఫికెట్స్ ను సొంతం చేసుకొని స్థానికంగా అనేక పోటీలలో హర్షిత విజయం సాధించింది. మరి హర్షిత మరిన్ని మంచి చిత్రాలు గీచి ఈ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మనం ఆశిద్దాం...







ఆర్టిస్ట్ కావాలన్నదే నా లక్ష్యం: అల్లె హర్షిత, కోరుట్ల

నాకు చిత్ర లేఖనం అంటే చాలా ఇష్టం. ఉన్నత చదువులతో పాటు భవిష్యత్తులో తాను ఒక గొప్ప ఆర్టిస్ట్ కావాలన్నదే నా లక్ష్యం.

# మహిళల భద్రతయే.. మా మొదటి ప్రాధాన్యత

**-సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి.**

**- ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయండి. -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళల భద్రతయే తమ మొదటి ప్రాధాన్యత అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో విద్యార్థులకు,మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పోక్సో ,సైబర్ క్రైమ్స్, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు,చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.




జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీలు,మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని,మైనర్ బాలికల పై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ వారిని సంప్రదించాలన్న కోరారు. వేధింపులపై నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థిని విద్యార్థుల సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని,ప్రస్తుతం మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు, ఆర్థిక నేరాలు సోషల్ మీడియా వేదికగానే ఎక్కువ జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణ, పట్టుదల,ఓపికతో కష్టపడితే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. చదువుకునే యుక్త వయస్సు లో యువతులు ప్రలోభాలు,ఆకర్షణలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఎస్పీ, తప్పులు చేసే ముందు మీ తల్లిదండ్రుల కష్టాలను గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. తల్లిదండ్రులను అర్థం చేసుకొని గౌరవిస్తూ వారి కలలను నెరవేస్తూ ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్, సి.ఐ కృష్ణ,షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో స్వచదనం పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓఝా

**సూర్య వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని స్వచదనం.. పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఇంటర్మీడియట్ బోర్డు శృతి ఓఝా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వచదనం.. పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కల్యాణ మండపంలో ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, ఆలయ పర్యవేక్షకులు హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి నిల్వలను పూర్తి స్థాయిలో తొలగించాలి

**-రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చి వేయాలి**

**-స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం క్రింద నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ రామగిరి మండలం రత్నాపూర్, పన్నూరు గ్రామాలలో జరుగుతున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామాలలోని సోప్ కిట్లు, డంపింగ్ యార్డ్ , మురికి కాలువలో శుభ్రం చేయడం తదితర పనులను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మురికి కాల్వలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, నీరు అధికంగా నిలిచే లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన ట్రెంచ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు అధికమై సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, మన జిల్లాలో ఎక్కడ నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ఇండ్లలో కూడా పాత కూలర్లు టైర్లలో, మీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోనేలా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో అవసరమైన చోట సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, ఎంపిడిఓ శైలజా రాణి, ఎంపీవో ఉమేష్, ఎపిఓ లక్ష్మణ్, ఏఈ లు శృతి, రమేష్, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# పరుగు పందెంలోఆనందికి బంగారు పతకం

**- రాష్ట్ర స్థాయిలో 400 మీటర్ల విభాగంలో ప్రతిభ చాటిన కమాన్ పూర్ వాసి**

**సూర్య కమాన్ పూర్**




కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కు చెందిన నల్లవెల్లి భారతి శంకర్ ల కుమార్తె నల్లవెల్లి ఆనంది హైదరాబాద్ లో బుధవారం రాష్ట్ర స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతాకాన్ని సాధించింది ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో థర్డ్ జావిల్లింగ్ డే సందర్భంగా అండర్ 16 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో ఆనంది అందరికంటే ముందుగా నిలిచి ఈ ఘనతను సాధించింది. ఇక్కడ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచిన ఆనందినికి అథ్లెటిక్స్ స్టేట్ సెక్రెటరీ సారంగపాణి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది ప్రస్తుతం ఆనంది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో పదవ తరగతి చదువుతుంది ఆ పాఠశాల తరుపున పరుగు పందెంలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆనందిని కోచ్ రమేష్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు తమ పాఠశాలకి పేరు తెచ్చినందుకి ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

**- అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.గౌతంరెడ్డి అన్నారు. స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామాన్ని అడిషనల్ కలెక్టర్ బి.గౌతమ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీని పరిశీలించి పిచ్చి మొక్కలను తొలగించాలని ఆయన సూచించారు.అదేవిధంగా జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం సమయంలో పిల్లలతో ముచ్చటించి,స్కూల్ పరిసర ప్రాంతాలను,స్కూల్లో ఏర్పాటుచేసిన నర్సరీని తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ సిబ్బందికి,గ్రామపంచాయితి పారిశుధ్య కార్మికుల కు తగు సూచనలు జారీ చేశారు.గ్రామంలో ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ కార్య క్రమంలో మండల అభివృద్ధి అధికారి చిరంజీవి,ఎంపీఓ సుష్మ,పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ముఖ్యమంత్రికి వివరిస్తా

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో ఇళ్ల స్థలాల సాధన కోసం నిరవధిక జగిత్యాల ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన దీక్ష శిబిరం ఐదు రోజులుగా కొనసాగుతుంది. జర్నలిస్టులు చేస్తున్న నిరవధిక దీక్షకు మద్దతుగా కోరుట్ల శాసనసభ సభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు చేస్తున్న నిరసన కార్యక్రమం మాకు చాలా బాధనిపించింది వారికి రావలసిన ఇళ్ల స్థలాలు న్యాయ పరమైన హక్కులే కోరుతున్నారన్నారు వారు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదన్నారు. వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా అన్నారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ నా సహకారం ఉంటుందని అన్నారు.




**పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి ఎమ్మెల్సీ,ఎల్ రమణ**

జగిత్యాల పాత్రికేయులకు అన్యాయం జరిగింది అనే మాట వాస్తవమే అని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. గడచిన కాలంలో ఎమ్మెల్యేగా పని చేశాను నేను ప్రతిపక్షంలో ఉండడం బాధాకరమైన విషయం ఇళ్ల స్థలాల కోసం కృషి చేశాను కొన్ని కారణాల ఆగిపోయింది అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాలు ఇప్పించేంతవరకు కృషి చేస్తానని అన్నారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. జగిత్యాల జిల్లాలో మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు చేయలేకపోయారన్నారు. ఇప్పటికైనా పాత్రికేయులను గుర్తించి వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కేటాయించడం ప్రభుత్వం బాధ్యత అని అన్నా ఇప్పుడు నేను ప్రభుత్వం కళ్ళు తెరిచి న్యాయమైన పోరాటాన్ని కొని ప్రభుత్వం వెంటనే న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ దీక్ష శిబిరానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతమ్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రావు, అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ యాకూబ్, పట్టణ ప్రముఖులు ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల చారి, గుడాల రాజేష్ గౌడ్, చేరుకుని సంఘీభావం తెలిపారు దీక్షలో పాల్గొన్న బి అంజయ్య వేణుగోపాల్ జహీరుద్దీన్ హరికృష్ణ, చింత లక్ష్మణ్ ,చింత నరేష్, సాదుల రవి శనిగర శ్రీనివాస్ లింగమూర్తి,రఘు, రాజిరెడ్డి, శనిగరపు శ్రీనివాస్ కత్రోజు వినయ్, మండరోజు ప్రసాద్ లకు జగిత్యాలమున్సిపల్ మాజీ చైర్మన్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ. జె జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఏ ప్రదీప్ కుమార్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగుల గోపాల చారి లతోపాటు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు

## ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో రావులకారి కళ్యాణ్‌కు డాక్టరేట్ ప్రధానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడకు చెందిన రావులకారి కళ్యాణ్ తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లి లోని నీట్ కాలేజీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. నీట్ కళాశాలలో " సర్టెన్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ పవర్ కంట్రోల్ టెక్నిక్స్ ఆఫ్ సింగిల్ - వివిస్సి ఇంటర్ ఫేస్డు విండ్ డ్రివెన్ డిఎఫ్ఐజి" అనే అంశంపై చేసిన పరిశోధన గాను ఇటీవల తిరుచురా పల్లి లో జరిగిన 20వ స్నాతకోత్సవంలో కళ్యాణ్ కు డాక్టరేట్ యూనివర్సిటీ అధికారులు ప్రధానం చేశారు. రావులకారి యాదగిరి - పద్మ దంపతులకు కుమారుడైన కళ్యాణ్ హుజురాబాద్ పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించాడు. అనంతరం సిరిసిల్ల పాలిటెక్నిక్ లో ఈఈఈ పూర్తి చేసి బీవీఐఆర్టి నర్సాపూర్ లో ఇంజనీరింగ్ శ్రీ ఇందు హైదరాబాద్ లో ఎంటెక్ పూర్తి చేశాడు. అనంతరం వరంగల్ నీట్ లో వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కొన్నాళ్లు పనిచేశాడు. అనంతరం తిరుచారా పల్లి నీట్ లో పీహెచ్డీ పూర్తి చేశాడు. ప్రస్తుతం బెంగళూరులో బిఎంఎస్ కళాశాలలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి శ్రమించి ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొందిన కళ్యాణ్ ను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఆదర్శ కరస్పాండెంట్ పరాంకుశం కిరణ్ కుమార్, పలువురు మేధావులు, విద్యా అభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన కళ్యాణ్ మాట్లాడుతూ తనకు బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన కిరణ్ సార్ ప్రోత్సాహంతో ఉన్నత స్థాయికి ఎదిగానని, ఇంకా ఎదుగుతానని అన్నారు.

## ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై పోస్టల్ కార్డు ద్వారా సిఎం రేవంత్ రెడ్డి కీ గాయత్రి విద్యార్థులు

**-అధ్యాపకుల విన్నపం**

**సూర్య- పెద్దపల్లి టౌన్**



స్థానిక గాయత్రీ డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన బిఎస్సి బీకాం ,పిజి (ఎం కామ్) విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా (2021- 22, 2022 - 23 , 2023 - 24) స్కాలర్షిప్ (ఆర్టిఎఫ్ , ఎంటిఎఫ్) మంజూరు కాలేదని మాకు ఎగ్జామ్ ఫీజెస్, ప్రాక్టికల్ రికార్డ్స్ , టెక్స్ట్ బుక్స్ , ఇతర ఫీజులు మా పై మోయలేని భారం పడుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఇంతవరకు మూడు సంవత్సరాల స్కాలర్షిప్, అర్ టి ఎఫ్ మంజూరు చేయలేదు. ఈ యొక్క ప్రజా ప్రభుత్వం లోనైన మాకు సకాలంలో స్కాలర్షిప్,ఆర్టీఎఫ్ మంజూరు చేసి మా విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు ద్వారా విద్యార్థులు పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి వెళ్లి ఉత్తరాలు పోస్ట్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గత రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిల వల్ల మేనేజ్మెంట్ సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల మేము అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని మా కుటుంబ పోషణ భారంగా మారుతుందని, నిరుద్యోగాలు పెరిగిపోతున్నాయి. ఈ ప్రభుత్వమైనా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.

## చేనేత రంగానికి అధిక నిధులు కేటాయించి చేనేతలను ఆదుకోవాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ చేనేత సంఘం రాష్ట్ర నాయకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలను పద్మశాలీలను ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాలని కొత్త పెల్లి మాజీ ఉపసర్పంచ్ చేనేత సంఘం రాష్ట్ర నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత రంగానికి ఎన్నికల హామీలలో అనేక హామీలు ఇచ్చారని తక్షణమే ఆ హామీలను అమలుపరిచి చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పద్మశాలీలు సరైన విధంగా పని లేక తీవ్రమైన ఇబ్బందులలో ఉన్నారని తక్షణమే గుర్తించి వారికి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ఆండాలు తిరునక్షత్రం

**సూర్య, హుజురాబాద్:**

శ్రావణ మాసంలో పుబ్బ నక్షత్రంలో ఆండాలు అమ్మవారు (లక్ష్మీదేవి) జన్మదినంను పురస్కరించుకొని బుధవారం హిందువులు ఆండాలు తిరునక్షత్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తిరు నక్షత్రం సందర్భంగా మహిళలు తమ ఇంటిని శుభ్రం చేసుకొని ఆండాల అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ పసుపు కుంకుమలు చల్లగా చూడాలని వేడుకున్నారు. సాయంత్రం మహిళలు తమ బంధువుల, స్నేహితుల ఇండ్లకు వెళ్లి పసుపు కుంకుమలను, పండ్లను ఇచ్చిపుచ్చుకున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం వారికి కొంత ఆర్థిక సాయం కింద సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీరి వెంట గ్రామ మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, తాళ్లపల్లి మహేష్ గౌడ్, రాయిశెట్టి సంపత్, దాసారపు రాజేందర్, కృష్ణ చైతన్య తదితరులు ఉన్నారు.

## వికలాంగుల ఆశ్రమానికి నిత్యవసర వస్తువులు అందజేత

**సూర్య-పెద్దపల్లి టౌన్**



యజ్ఞ ఎన్లైట్ సొసైటీ వ్యవస్థాపకుడు, దేశ స్వేచ్ఛ పక్షపత్రిక సంపాదకీయుడు పల్లె శాంతిరాజు, తన తల్లి కాంతమ్మ రెండవ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమానికి 25 కేజీల బియ్యము, నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, కిరణ్, అభి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందించారు. పట్టణంలోని 30 వార్డులలో ఉన్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే తో పాటు జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, వైస్ చైర్మన్ స్వప్న కోటి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పొన్నగంటి మల్లయ్య తో పాటు కౌన్సిలర్లు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య, హుజురాబాద్**



పర్యావరణానికి ప్రజలకు అత్యంత అవసరమైన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం పై బుధవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావులు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు మొక్కల పెంపకంను ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి వాటి స్థానంలో జూట్ సంచులు వాడాలని అన్నారు. ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుగుణ, అధ్యాపకులు తులసీదాసు, మల్లారెడ్డి, విజయేందర్ రెడ్డి, మురళి, సుహాసిని, శైలజ పాల్గొన్నారు.

## రక్తదానం చేయడమంటే ప్రాణదానంతో సమానం

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజగోపాల్..-బాధితుడికి బిజేవైఎం నేత రక్తదానం..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం..వారికి ప్రాణదానంతో సమానమని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ అన్నారు. రక్తహీనత వ్యాధితో బాధపడుతున్న పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన హబీబ్ పాషా అనే వ్యక్తికి బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కుక్క వంశీకృష్ణ రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ, ప్రజాసేవ చేయడంలో బిజెపి కార్యకర్తలు ముందుటారని తెలిపారు. ఆపదలో ఉన్నవారెవరైనా సరే తమను సంప్రదిస్తే రక్తం ఏర్పాటు చేయడానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, తద్వార రక్తం దొరకకపోవడం వల్ల మరణాలు లేని సమాజానికి తోడ్పడాలని ఆయన కోరారు. తమకు సహకరించిన బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెజ్జంకి నరేష్, ఎర్రోజు వేణుగోపాల్, తదితరులకు రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## టిజి పీఎస్సీలో ఏఈఈ ఉద్యోగం సాధించిన సుష్మిత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెలువరించిన ఫలితాల్లో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి వాసి మేకల సుష్మిత ఏఈఈ ఉద్యోగం సాధించింది. 2022 డిసెంబరులో ప్రకటించిన నోటిఫికేషన్ పరీక్షకు హాజరైన సుష్మిత తన ప్రతిభతో ఉన్నత స్థాయి ఉద్యోగానికి ఎంపికైంది. గతంలో 2023 లో కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన సుష్మిత ప్రస్తుతం మంథని కోర్టులో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం గ్రూప్ 4లో ధృవీకరణ పత్రాలు పరిశీలనలో ఉండగా అందులో కూడా ఉద్యోగం సాధించనుంది. సుష్మిత తన ప్రతిభతో 3 ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకుంది. పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించిన కూతురు సుష్మితను తల్లిదండ్రులు సరస్వతి-రాజేశం తోపాటు, మాజీ సర్పంచ్ గాండ్ల మల్లేశం, పలువురు గ్రామస్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని ముస్త్యాల, సుందిళ్ల గ్రామాల్లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ కొనసాగిస్తామని ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. బుధవారం రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, దాన్ని అలాగే కొనసాగిస్తామని, గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి బుధవారం ఆయా పాఠశాలల్లో సుమారు 400 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సమాజ సేవ చేసే వాళ్లకు పదవులతో సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రవేశపెట్టిన మహోత్తర పథకం కళ్యాణ లక్ష్మి

**- డిసెంబర్ 9 నుంచి జరిగిన పెళ్లిలన్నింటికీ తులం బంగారం ఇవ్వాలి- ఆపద వస్తే అన్న అంటే నేనున్నాను**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజరాబాద్ నియోజకవర్గం లోని ఇల్లందకుంట మండలంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఉపశమనం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో



కల్యాణ లక్ష్మి పథకం రూ.50 వేలతో మొదలై క్రమేపి రూ.75 వేల నుంచి రూ.1,00,116 లు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద రూ.1,00,116 లతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని, వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. దీనితో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ కుటుంబానికి కష్టం వచ్చిన అన్నా అంటే నేనున్నానంటూ, ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటు పిఏసిసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, తహసిల్దార్ రాణి, డిప్యూటీ తహసిల్దార్ వరలక్ష్మి, ఆర్ ఐ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**- గంజాయిని అమ్మిన, సరఫరా చేసిన చట్ట పరమైన చర్యలు**

**- మెట్ పల్లి డిఎస్పి ఉమ మహేశ్వర రావు**

**సూర్య - కథలాపూర్**



మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని మెట్ పల్లి డి ఎస్పి ఉమ మహేశ్వర రావు అన్నారు. బుదవారం కోరుట్ల సిఐ సురేష్ బాబు, స్థానిక ఎస్సై నవీన్ కుమార్ లతో కలిసి పోలీస్ స్టేషన్ లో విలేఖరులతో మాట్లాడారు. గంజాయిని అమ్ముతున్న తాండ్రియాల గ్రామానికీ చెందిన కాసరపు వర్ధన్ ను పట్టుకొని అరెస్టు చేశామని చెప్పారు. అతను గంజాయికి అలవాటు పడి, సులువుగా డబ్బులు సంపాదించవచ్చన్న దూరాలోచనతో తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకోవాలని పోసానిపేట గ్రామ శివారు ప్రాంతంలో గంజాయిని మోటార్ సైకిల్ పై తరలిస్తుండగా ఎస్సై , సిబ్బంది కిష్టయ్య , పురుషోత్తం, నవీన్ పట్టుకున్నారని తెలిపారు. 146/2024 %ఖ/ూ% 20 (బి) ఎన్ డి పి ఎస్ అక్ట్ 1985 కింద అతనిపై కేసు నమోదు చేసి 160 గ్రాముల గంజాయి,మోటర్ సైకిల్, మొబైల్ ఫోన్ ను స్వాదీనం చేసుకున్నామని పేర్కొన్నారు.మండల పరిసర గ్రామాలలో గంజాయి, మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు అలవాటు పడి యువకులుతమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని, గంజాయి, మత్తు పదార్థాలకు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయిని తాగిన, అమ్మిన, సరఫరా చేసిన వారికి పది సంవత్సరాల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా గంజాయిని గురించి పోలీస్ లకు సమాచారం ఇస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు .ఈ సందర్భంగా ఎస్సై, సిబ్బందిని డి ఎస్పి అభినందించారు.

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై సందీప్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా , కొడిమ్యాల మండల కేంద్రము లో బుదవారం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారి చే బస్టాండు సమీపంలో ఎస్సై సందీప్ కుమార్ ప్రాథమిక నేత్ర కేంద్రాన్ని ప్రారంభించారు



.అనంతరం ప్రాథమిక నేత్ర వైద్య కేంద్రం లోని ఆయా విభాగాలను మాజీ సర్పంచ్ మమత, మాజీ జడ్పీటీసీ నారాయణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ జిల్లా బ్యాంక్ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి లు ప్రారంభించారు.నేత్ర సంస్థ వైద్య బృందం వారు మాట్లాడుతూ ప్రతిరోజూ సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఉచితంగానే కంటి సమగ్ర పరీక్ష నిర్వహించి అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు, సిరిసిల్ల లో ఆపరేషన్ చేయించడం జరుగుతుంది కావున కొడిమ్యాల మండలం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ను సన్మానించిన జనసేన పార్టీ నాయకులు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని జాతీయ ప్రధాన రహదారి డివైడర్లపై గల కొనొకార్పస్ చెట్లను మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది తొలగించగా ఆ చెట్ల స్థానంలో కొబ్బరి ,అశోక ఈత ఇతర పూల మొక్కలు నాటారు. కాలుష్య నివారణ పై పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గానుమున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిని జనసేన పార్టీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకై పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకై ఇట్టి కార్యక్రమాన్ని విజయంతంగా నిర్వహించడం జరిగింది అని తెలిపారు . ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి తో పాటు ఎన్విరాన్మెంటల్ ఏ ఈ మహేశ్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ లను సన్మానించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు రామారావు, సాయికృష్ణ మాట్లాడుతూ ఇటువంటి ప్రజాప్రయోజనమైన కార్యక్రమాల్లో జనసేన పార్టీజనసైనికుల సహాయ సహకారాలు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ నాయకులు అభినవ్, విజయ్, రమేష్ ,శ్రీనివాస్ ,నరహరి, విజయ్, రాజు ,నవీన్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

రాయికల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిలబెట్టుకున్నారు.రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ,అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి మంగళవారం తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కళాశాల,పాఠశాల విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడపాలని కోరుతూ కరీంనగర్ రీజినల్ మేనేజర్ కు బుధవారం లేఖ రాశారు.ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యను లేఖలో పేర్కొంటూ జగిత్యాల నుండి పోరండ్ల నాగనూరు,లచెక్కపేట మీదుగా రాజనగర్,ఆలూరు,వీరాపూర్, ధర్మాజీపేట్,తాట్లవాయి,కట్కా పూర్,ధావన్ పల్లి,వస్తాపూర్,వద్దే లింగాపూర్,భూపతిపూర్, రామాజీపేట,రాయికల్ బస్టాండ్ మీదుగా ప్రభుత్వ కళాశాల,ఇటిక్యాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని,అలాగే సాయంత్రం వేళ కూడా విద్యార్థులకు అనువుగా బస్సులు నడిపించేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ రీజినల్ మేనేజర్ కి లేఖ రాశారు.అలాగే కళాశాలలో కొన్ని నెలల నుండి మూతపడి ఉన్న మంచినీటి శుద్ధ జల కేంద్రాన్ని సాంకేతిక నిపుణులతో పరిశీలింప చేసి, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయించేలా చూడాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డికి పర్యవేక్షణ బాధ్యతలు ఎమ్మెల్సీ అప్పగించారు .కాగా సమస్యల పట్ల వెంటనే స్పందించి పనులు ప్రారంభి ంపజేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జిందం రాజేష్,పూర్వ విద్యార్థి వాసరి రవి, ఉపన్యాసకులు చౌడారపు శ్రీనివాస్,రాజమౌళి,మనోహర్ రెడ్డి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, విద్యార్థులు,కృతజ్ఞతలు తెలియజేశారు.



## చొప్పదండిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**సూర్య, చొప్పదండి**



పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యంలో చొప్ప దండి పట్టణంలో చేనేత విగ్రహం వద్ద జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య ముఖ్య అతిథిలుగా హాజరై నేతన్న విగ్రహానికి పూల మాలలు వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దారాన్ని వస్త్రంగా మలిచి ప్రపంచానికే వన్నె తెచ్చిన చేనేత నేతన్న కార్మీకులు కష్టపడుతున్న తీరును వారు కొయాడారు. అధ్యక్షులు దండె రాజయ్య మాట్లాడుతూ దసరా బతుకమ్మ చీరలు తయారు చేసిన నేతన్న కార్మీకులకు ఈరోజు వరకు కూడా బిల్లులు రాలేదని, వెంటనే బిల్లులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు, నేతన్న ఫించన్లు త్వరగా ఇయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా పద్మశాలి ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి, కౌన్సిలర్ మహేశుని సంధ్య మల్లేశం, దండె జమున క్రిష్ణ, ఎలిగేటి తిరుపతి, దండె లింగన్న, దూస రాము, దూస లక్ష్మినర్సయ్య, సిరిపురం చిన గంగారాం, వల్లాల నగేశ్, బోగ హరికిషన్, సిరిపురం మల్లేశం, చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమల్ల నర్సయ్య, క్యాతం పురుషోత్తం,మారంపెల్లి నాగభూషణం, కళ్యాణడపు శ్రీనివాస్, మంచికట్ల విఠల్, దూస కైలాసపతి, ఎనగందుల మల్లేశం, ధండె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యేకు గురుకుల అభ్యర్థుల విజ్ఞప్తి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను గురుకుల అభ్యర్థులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. గురుకుల నియామకాల్లో బ్యాక్లాగ్ లేకుండా అన్ని ఉద్యోగాలను నింపాలని, అదేవిధంగా రిలీక్విస్మెంట్ విధానాన్ని అమలు చేసేలా ప్రభుత్వాన్ని కోరాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గురుకుల అభ్యర్థులకు న్యాయం జరిగేటట్లు ప్రయత్నం చేస్తానని, ఈ విషయంపై ప్రభుత్వ పెద్దలతో కూడా మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

## ఘనంగా ఉల్లెంగుల సేవా ట్రస్ట్ చైర్మన్ ఏకనందం జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో బుధవారం ఉల్లెం గుల ట్రస్ట్ చైర్మన్ ఉల్లెం గుల ఏకనందం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఉల్లెంగుల ట్రస్టు ద్వారా ఎంతోమందికి సేవలందించిన ఏకానందంకు ప్రజలు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ దుండ్రా నీలమ్మ రాజయ్య, మహాత్మా నగర్ మాజీ ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి ,మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్ అనిల్ గౌడ్, మహాత్మానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అదిచర్ల సత్యనారాయణ, బి ఆర్ స్ నాయకులు నేదునూరి గంగరాజాం,మాతంగి లక్ష్మణ్,అక్బర్,ఎడ్ల వెంకట్ రెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి, కొండ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్ మోసాల పై అవగాహన

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో హై స్కూల్ విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సైబర్ క్రైమ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గంజాయి, మత్తు పదార్థాలు, మూఢనమ్మకాలు,సైబర్ నేరాలపై , నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎస్సై దినేష్ బీర్పూర్ మండల ఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలు ఓటిపి ఎవరితో పంచుకో రాదని, అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదని, గూగుల్లో కస్టమర్ కేర్ నెంబర్లు వెతకారాదని ఆయా వెబ్ సైట్ లలో మాత్రమే వెతకాలని, బహుమతులు గెలుచుకున్నారు అని వచ్చే మెయిల్స్, మెసేజ్ లకు ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనచో వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలపాలని తెలిపారు. అంతేకాకుండా గల్ఫ్ దేశాల్లో ఉన్న విద్యార్థుల తండ్రులు డబ్బులు పంపే సమయంలో జాగ్రత్తగా ఉండాలని హుండీ ద్వారా పంపకుండా బ్యాంకు అకౌంట్లో ద్వారా మాత్రమే పంపమని ఇంట్లో వారికి తెలియజెప్పాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 327 పోస్టులకు ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

**-7 జిల్లాలోని 32 పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ -పరీక్షకు హాజరైన 29,291 మంది అభ్యర్థులు... 84 శాతం హాజరు**

**-వారం రోజుల్లో కీ విడుదల... అభ్యంతరాల స్వీకరణ -సీఎండీ నేనావత్ బలరాం వెల్లడి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లో 327 ఎక్స్ టర్నల్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 6, 7 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు సంస్థ సీఎండీ నేనావత్ బలరాం బుధవారం తెలిపారు. మేనేజ్ మెంట్ ట్రెయినీ( ఈ అండ్ ఎం) -42 పోస్టులకు, మేనేజ్మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్)-07 పోస్టులకు, జేఎంఈటీ-100, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(మెకానికల్)-09, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(ఎలక్ట్రికల్)-24, ఫిట్టర్ ట్రెయినీ-47, ఎలక్ట్రిషియన్ ట్రెయినీ-98 పోస్టులకు పరీక్షలు పూర్తయ్యాయన్నారు. రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 32 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా.. 29,291 మంది హాజరైనట్లు తెలిపారు. 84 శాతం హాజరు నమోదైందన్నారు. వారం రోజుల్లో ప్రాథమిక కీ విడుదల చేస్తామని.. దీనిపై అభ్యంతరాలను



స్వీకరించడానికి గడువును ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. గత నెల 20, 21వ తేదీల్లో 272 పోస్టులకు, తాజాగా 327 పోస్టులకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించడంతో ఈ ఏడాది సింగరేణి ఆధ్వర్యంలో నిర్దేశించుకున్న 599 ఎక్స్ టర్నల్ పోస్టులకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయన్నారు. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయోమెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు. సిసి కెమెరాల నిఘా మధ్య విజయవంతముగా పరీక్షలు నిర్వహించినట్లు సీఎండీ నేనావత్ బలరాం ప్రకటించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్ లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవద్దని, అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం కోరారు.

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం

**కోరుట్ల టౌన్ ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో బుధవారం వరద నీటి కాలువను శుభ్రం, మట్టి కాలువలు తవ్వి నిలిచి ఉన్న నీటిని మళ్ళించారు. రోడ్డు పక్కన నీరు నిలవకుండా గుంతలను మట్టితో పూడ్చడం, వాటర్ ట్యాంకులు చేతిపంపుల వద్ద నిలిచి ఉన్న నీటిని దగ్గర్లోని మురికి కాలువలోకి మున్సిపల్ సిబ్బంది మళ్ళించారు. ఇంకుడు గుంతల నిర్మాణల పై పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. నీటి నిలువ ఉన్నచోట దోమల లార్వా నిలువ వుండకుండ గంబుషియ చేపలు, ఆయిల్ బాల్స్ వేశారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి,వార్డ్ ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది,ఆర్పిలు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన హెడ్ కానిస్టేబుల్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామం లోని దళిత కుటుంబానికి చెందిన కొత్తపల్లి కిషన్ దంపతులు అనారోగ్యం తొ గత కొన్ని రోజుల క్రితం మరణించారు. వీరికి ఒక పాప, ఒక బాబు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. దీంతో అనాదలైన పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది. వీరిది నిరూపేద కుటుంబం కావడం తో వారి దయనీయమైన పరిస్తితులను కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న పాతె%శీ% రాజయ్య తెలుసుకొని బుదవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగ అనాధ పిల్లల వద్దకు స్వయంగా వెళ్ళి ఐదు వేల పదహారు రూపాయలను నగదు రూపంలో అందించి ఆర్థిక సహాయం చేశారు. హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న పాతెం రాజయ్య గతంలో అనేక మంది పేద కుటుంబాలకు చెందిన వారికి ఆనేక సందర్భాలలో ఆర్థిక సహాయం చేశారు. ఆర్థిక సహాయ%శీ% చేస్తూ ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా ఉంటున్న హెడ్ కానిస్టేబుల్ పాతెం రాజయ్య ను మండలం లోని ప్రజలు అభినందిస్తూన్నారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ తిరుమలేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు ఆరు నెలలు నిండే దాకా తల్లి పాలు తాగించాలి సూపర్ వైజర్ ఉమా

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని దమ్మయపేట గ్రామంలో మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఉమా మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన తల్లులకి ముర్రుపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ముర్రుపాలల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తల్లి పాలు ఇచ్చేటప్పుడు శుభ్రత పాటించాలని పిల్లలకి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లులకి సూచించడం జరిగింది అనంతరం అక్షరాభ్యాసం అన్నప్రాసన శ్రీమంతము కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయురాలు రుబిన, అంగన్వాడీ టీచర్స్ మల్లీశ్వరి, రజిత, అంగన్వాడి హెల్పర్ తిరుమల, ఆశా కార్యకర్త అంజలి, బాలింతలు,గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శికి సన్మానం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రేగుంట గ్రామంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి వినిత, ఏఎన్ఎం రాధ లను ను మాజీ సర్పంచ్ రంగు రామ గౌడ్ గ్రామపంచాయతి కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో వుండి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మూడంపెల్లి రమేష్, సురకంటి శ్రీనివాస్ రెడ్డి, బొల్లారపు వినోద్, మోతె రమేష్, బైర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన కార్యదర్శులకు సన్మానం

**సూర్య మల్లాపూర్**



మండలంలో పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులను, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బందిని ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం శాలువాలతో సన్మానించి వీడ్కోలు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజారెడ్డి, ఎంపివొ జగదీష్ లు, సీనియర్ అసిస్టెంట్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని రెండవ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ రెండవ వార్డులోని క్లబ్ రోడ్డుకు వెళ్లేదారిలో రోడ్డును తవ్వి అలాగే వదిలేయడంతో,మురికి నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అలాగే కాలనీకి చెత్త తీసుకువెళ్లే వాహనాలు రావడం లేదని,పారిశుద్ధ్య కార్మికులు సైతం ఇట్టి కాలనీని పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోయారు.కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కన్నాక మహేందర్,సభ్యులు సంతోష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సెల్ ఆధ్వర్యంలో చేనేత కళాకారులకు సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణ చేనేత సెల్ కన్వీనర్ తౌటు రాజలింగం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం సందర్భంగా గణేష్ నగర్ లో జగదాంబ చేనేత సహకార సంఘంలో చేనేత కళాకారులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్,పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సదానందం,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండెల్లి వేణు,పట్టణ కోశాధికారి చొప్పదండి శ్రీనివాస్,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు అంకారపు రాజు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## మనిషికి నాగరికతను అద్దిన చేనేత కార్మికులు

**సూర్య,రాయికల్**



నరాలను పోగులుగా చేసి.. తమ రక్తాన్ని రంగులుగా వేసి.. గుండెలను కండెలుగా మార్చి.. చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. పేగులను వస్త్రాలుగా అందించి.. మనిషికి నాగరికతను అద్దిన చేనేత కార్మికులందరికీ అభినందనలు తెలుపుతూ జాతీయ చేనేత దినోత్సవం ను రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కండేయ దేవాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత అన్నలను శాలువా,మెమొంటోలతో క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సి లు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,క్లబ్ సభ్యులు కొమ్ముల ఆది రెడ్డి,వాసం స్వామి,దాసరి గంగాధర్,ఎద్దండి దివాకర్,నిమ్మల వెంకట్ రెడ్డి,బొమ్మ కంటి నవీన్,సుధవేణి మురళి గౌడ్,గంట్యాల ప్రవీణ్, సాంబారు శ్రీనివాస్,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,ఉపాధ్యక్షులు సింగని సతీష్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ సంపత్ జన్మదిన వేడుకలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ జన్మదిన వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శ్రీరాంపూర్ యూత్ అధ్యక్షుడు నూనెటి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూనెటి కుమార్ తోపాటు పలువురు యూత్ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో మాజీ ఎంపీపీ సంపత్ రానున్న రోజుల్లో ఉన్నతమైనటువంటి పదవులు పొందాలని,రాజకీయంలో భవిష్యత్తులో కొనసాగాలని, ఇలాంటి జన్మదిన కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పందిల్ల గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు దర్మల రవి,కుంట శ్రీకాంత్,గూడేపు కిరణ్,సువర్ణ బిట్టు,తాత సాయి, అశోక్, అజయ్ ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్య - సుల్తానాబాద్**



న్యాయవాద దంపతులపై పోలీసుల దాడికి నిరసనగా తెలంగాణ అడ్వకేట్ జేఏసీ పిలుపు మేరకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ ఓ కేసు విషయంలో జనగామ బార్ అసోసియేషన్ సభ్యులు గద్దల అమృతరావ్, ఆయన సతీమణి గద్దల కవిత లు జనగామ పోలీస్ స్టేషన్ వెళ్తే అక్కడి పోలీసులు న్యాయవాద దంపతులపై అమానుష పదజాలంతో తిట్టి వారిపై దాడి చేయడం, అలాగే కోర్టు ఆర్డర్లను అమలు చేయడంలో సిరిసిల్ల పోలీస్ ప్రదర్శించిన అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిరసనగా న్యాయవాదులు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి

**-రూ.60 వేల నష్టం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బుధవారం విద్యుత్ ఘాతంతో ఆవు మృతి చెందింది. రైతు కొవ్వూరి సురేష్ కు చెందిన ఆవు గ్రామ శివారులోని పొలంలో మేతకు వెళ్ళింది. ఈ క్రమంలో అగ్రికల్చర్ ఫీడర్ ఎస్.ఎస్-6(63 కేవీ) ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎర్తింగ్ వైర్ కు తాకి,విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. సూడి ఆవు మృత్యువాత పడడంతో రైతు కొవ్వూరి సురేష్ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ఆవు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని రైతు సురేష్ తెలిపారు. విద్యుత్ జే.ఎల్.ఎం తిప్పిరీ శెట్టి రమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఏ.ఈ కోర%శీ%డ్ల మహేందర్ రెడ్డి కి సమాచారం అందించారు. బాధిత రైతును విద్యుత్ అధికారులు ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు కోరారు.